**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ప్రసారార్థం :

**విజయవాడ,**

**తేది : 22 డిసెంబర్, 2022.**

# అవినీతికి పాల్పడిన రాష్ట్ర మంత్రులు రాజీనామా చేయాలి

రైతులను, కార్మికులను మోసంచేసి, అవినీతిలో కూరుకుపోయిన రాష్ట్ర మంత్రులు గుమ్మనూరు జయరాం, అంబటి రాంబాబులు వెంటనే మంత్రి పదవులకు రాజీనామా చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

కర్నూలు జిల్లా అస్పరిలో 2006లో ఇట్టిన ప్లాంటేషన్ అనే ప్రయివేటు కంపెనీ 444 ఎకరాలు కొనుగోలు చేసింది. కంపెనీ ఎకరాకు 22 వేలు చెప్పి 20 వేలు మాత్రమే రైతులకు ఇచ్చింది. రైతు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తామని హామీ ఇచ్చింది. హామీలేవీ నెరవేరకపోవడంతో రైతుల ఆందోళనతో కంపెనీ భూములను రైతులకిప్పిస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన రాష్ట్ర మంత్రి జయరాం అధికారంలోకి వచ్చాక ఆ భూములనే కుటుంబ సభ్యులపేర కొనుగోలు చేయడం రైతులను మోసగించడమే. తాను భూముల్ని కొన్న మాట వాస్తవమేనని మంత్రి స్వయంగా అంగీకరించారు. కోర్టు కేసులో ఉన్న భూములను మంత్రి అనుచరులు రైతులతో బలవంతంగా ఎకరాకు 4 వేలతో లీజ్ అగ్రిమెంట్ చేయించుకుని బెదిరింపులకు పాల్పడడం దుర్మార్గం. రిజిస్ట్రేషన్ ధరకే రైతులకు ఇచ్చేస్తానని ఇప్పుడు ప్రకటించడం రైతులను వంచించడమే. ఐటి శాఖకు అటాచ్ అయిన భూములను రైతులకు రాష్ట్ర మంత్రి ఎలా ఇస్తారు? బేషరతుగా ఆ భూముల్ని రైతులకు అప్పగించాలి. రైతులకు దక్కాల్సిన భూముల్ని మంత్రి జయరాం కాజేయడం అమానుషం. అలాంటి మంత్రికి పదవిలో ఉండే అర్హత లేదు. వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలి.

సత్తెనపల్లిలో హోటల్ సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేస్తుండగా మృతిచెందినవారికి వచ్చిన నష్టపరిహారంలో వాటాకోసం రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు ప్రాకులాడడం అత్యంత అమానుషం. భవన నిర్మాణ సంఘం ఆందోళనతో నష్టపరిహారం ఇప్పిస్తానని హామీ ఇచ్చి, వచ్చిన 5 లక్షలలో 2.5 లక్షలు డిమాండ్ చేయడం సిగ్గుచేటు. హోటల్ యజమాని కుమారుడు ఖర్చుల క్రింద రు.2.5 లక్షలు ఇచ్చారు. కానీ వైసిపి మంత్రి డబ్బు డిమాండ్ చేయడం గర్హనీయం. ఆ ప్రమాద సమయంలో మరో కుటుంబానికి నష్టపరిహారం కోసం వాటా అడిగానని మంత్రి చెప్పడం ప్రజలను తప్పుదారిపట్టించడమే. కాబట్టి డబ్బులు వాటా అడిగినట్లు మంత్రి కూడా అంగీకరించినట్లే. చేసిన తప్పు కప్పిపుచ్చటానికి అబద్దాల మీద అబద్దాలు చెప్పి మసిపూసి మారేడుకాయ చేయడం దుర్మార్గం. వెంటనే నష్టపోయిన కుటుంబానికి పరిహారం ఇవ్వాలి. కార్మికుల కష్టార్జితంలో వాటా అడిగిన మంత్రికి పదవిలో కొనసాగే అర్హత లేదు. మంత్రి రాంబాబు వెంటనే రాజీనామా చేయాలి.

పేద, వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రజలను, రైతులను స్వయంగా మంత్రులే మోసగించి అవినీతికి పాల్పడడం క్షమించరానిది. అందుకే రాష్ట్ర మంత్రులు గుమ్మనూరు జయరాం, అంబటి రాంబాబు తమ మంత్రి పదవులకు రాజీనామా చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. లేదంటే ముఖ్యమంత్రి వారిని బర్తరఫ్ చేసి ముఖ్యమంత్రి తమ ప్రభుత్వం పారదర్శకంగా వుందని నిరూపించుకోవాలి.

**(వి.శ్రీనివాసరావు)**

రాష్ట్ర కార్యదర్శి